# వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం

**కొనసాగిన డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట సమితి ఆందోళనలు**

**డంపింగ్ యార్డ్ ఆగదని గుండె పోటుతో వ్యక్తి మృతి**

**ఏర్పాటు చేస్తే తన భూమికి రేటు రాదని ఆవేదన**

**మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**జేఏసీ నాయకుల డిమాండ్**




**గుమ్మడిదల, మార్చి 23 సిరి న్యూస్**

గత 47 రోజులుగా గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని ఆందోళన చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఆదివారం భారీ వర్షంలో సైతం నల్లవల్లిలో ఆందోళన కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించారు. ఇలాంటి ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొన్న డంపింగ్ యార్డ్ ను మాత్రం ఎత్తి వేసే వరకు మా ఉద్యమం ఇలాగానే కొనసాగుతుందని గ్రామస్తులు ముక్తకంఠం తో వారి ఆవేదన వ్యక్తం చేశారు.

**డంపింగ్ యార్డ్ ఆగదని గుండె పోటుతో వ్యక్తి మరణం..**

డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఆగదనే బాధతో గుండె పోటుతో రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన నల్లవల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గత 47 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి చలనం కనిపించకపోవడంతో డంపింగ్ యార్డ్ ఎత్తివేస్తారో లేదో అని ఆవేదనతో నల్లవల్లి గ్రామానికి చెందిన కృష్ణ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. నడివి ంటి కృష్ణ (53) డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం లో చాలా రోజు లుగా చురుకుగా పాల్గొంటున్నాడు. రజక సంఘం తరఫున రిలే నిరాహార దీక్షలో కూడా కూర్చున్నాడు. తన కూతురి పెళ్లి చేయడానికి కొద్దిగా భూమి అమ్మి ఆ డబ్బుతో కూతురు పెళ్లి చేయాలని నిర్ణయిం చుకున్నారు. అనుకోకుండా ఈ డంపింగ్ యార్డ్ రావడంతో భూమి కొనే నాధుడు లేకఆయన గతకొన్ని రోజులుగాఆవేదనకు గురయ్యాడు. ఆదివారం ఉదయం ఏడుస్తూ ఒక్కసారిగా గుండె నొప్పితో బాధప డ్డాడు. హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అక్కడికి చేరేసరికి బుద్ధిచెందాడని వారు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహేంశ్వరి డిగ్రీ , మమతా ఇంటర్ చదువుతున్న ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. దంపు యార్డ్ వలన తన భూముల రేట్ రావడంలేదని తన పిల్లలు పెళ్లిళ్ల చేయలేక వారిని చదివించలేక పోతున్నానని మనోవేదనతో నిత్యం బాధపడేవాడని స్థానికులు తెలిపారు.

**డంపింగ్ యార్డ్ వల్ల ఎంతమంది ప్రాణాలు పోతాయో..**

ఈ డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న అధికారుల నుండి గాని, ప్రభుత్వం నుండి గాని ఎలాంటి స్పందన రావడం లేదని నల్లవల్లి, కొత్తపల్లి జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 47 రోజులుగా డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ రాకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు పోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని వారు అన్నారు. నిత్యం గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్యపైనే పోరాటం గ్రామస్తులందరూ చేస్తున్నారని ఎక్కడి పనులు అక్కడనే స్తంభించిపోతున్నాయని తినడానికి తిండి కూడా లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో డంపింగ్ యార్డ్ ను ఎత్తి వేసే వరకు ఈ ఉద్యమం ఆగదని వారు తెలిపారు.

**కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..**

డంపింగ్ యార్డ్ విషయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి సంకేతాలు రాకపోవడం వలన తన పొలం అమ్ముకానికి పోతుందో లేదో అని బాధ తో తన కూతురి వివాహంచేయలేకపోతున్నానని ఆవేదనతో మృతి చెందినసడిమింటి (చాకలి) కృష్ణ (53) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు.

# అకాల వర్షం.. అపార నష్టం

**పలు పంటలకు తీవ్ర నష్టం.. మరో 3 రోజులు వడగండ్ల వర్షాలు**

**నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్‌రావు**

**వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**పంట నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి**

**ఇది కాలం తెచ్చిన కరువుకాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు: హరీష్ రావు**

**సిద్దిపేట, మార్చి 23 సిరి న్యూస్**





నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన అకాల వడ గండ్ల వానకు రైతులు పంటపొలాలకు నష్టం జరిగింది. నష్టపోయిన పంటను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ వడ గండ్ల వాన వల్ల పంట నష్టం జరిగింది రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుంది.రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింద న్నారు.రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడన్నారు.వాన కాలం యాసంగి రైతుబంధు 15000 వెంటనే విడు దల చేయాలన్నారు. పంటల భీమా ఉండి ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదన్నారు. రైతులకు మూడు పంటల నుంచి బీమా రాలేద న్నారు. రుణమాఫీ చేయలేదు కానీ ఇచ్చామని అసెంబ్లీలో అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. ఎండల వల్ల పంటలు ఎండడం లేదు కానీ, కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయ న్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అన్నారు.వ్యవసాయశాఖఅధికారులు క్షేత్రస్థాయిలోపర్య టించా లి. వెంటనే నష్టపరిహారం అంచనా వేయాలన్నారు.వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చేగుంట, మార్చి 23 సిరి న్యూస్:**



చేగుంట మండలం మకరాజీపేట గ్రామానికి చెందిన చిన్నబోయిన మహేష్ మృతిచెందిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు మృతుని కుటుంబానికి సంద్రుగు శ్రీకాంత్ 50 కేజీ ల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి,జమాల్పురి రాజారాం,తలారి గణేష్,సంద్రుగు రాజు,శ్రీమాన్ పాల్గొన్నారు.

# నేడు తై బజార్ వేలంపాట

**శివంపేట్, మార్చి 23 ( సిరి న్యూస్)**



శివంపేట మండల కేంద్రంలోని గ్రామ తైబజార్ వేలంపాట నిర్వహి స్తున్నట్లు శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలి పారు. ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు తై బజార్ నిర్మాణ కోసం జరిగే వేలంపాటలో పాల్గొనే వారు రూ.25 వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు.ం

# మా రోడ్డు మాకే దక్కాలి..

**కెసిఆర్ కాలనీవాసుల నిరసన సంతకాల సేకరణ..**

**రామయంపేట మార్చి 23 (సిరి న్యూస్)**



మా కెసిఆర్ కాలనీకి మంజూరైన బీటీ రోడ్డు మాకే దక్కాలని, ఎవరు అడ్డం వచ్చినా ఊరుకునేది లేదని కేసీఆర్ కాలనీవాసులు ఆదివారం కమాన్ వద్ద నిరసనచేసి సంతకాల సేకరణ చేపట్టారు. సంతకాల సేకరణలో 200మంది పాల్గొన్నారు. అనంతరం కెసిఆర్ కాలనీకి వచ్చే బీటీ రోడ్డు పనులను అడ్డుకున్న మూడవ వార్డు వద్దకు చేరుకు న్నారు. మాకు డ్రైనేజీలు కట్టే వరకు మేము రోడ్డు నిర్మాణం చేపట్టేది లేదని అనడంతో కెసిఆర్ కాలనీవాసులకు, మూడో వార్డు ప్రజలకు తీవ్ర వాగ్వాదం జరిగింది. మేము ఎమ్మెల్యే తో ఈ రోడ్డును మంజూరు చేసుకున్నామని ఈ రోడ్డును ఎలాగైనా మా కాలనీకి తీసుకెళ్తామని కెసిఆర్ కాలనీవాసులు మొండి పట్టు పట్టారు. దీంతో విషయం తెలుసుకున్న రామాయంపేట ఎస్సై బాలరాజు,పీసీసీ కార్యదర్శి సుప్రభాత రావ్, మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి, అల్లాడి వెంక టేష్ లు అక్కడ చేరుకుని ఇరువురిని సముదాయించి ఇక్కడ డ్రైనేజీకి కూడా నిధులను మంజూరు చేస్తానని సుప్రభాతరావ్ తెలిపారు. దీంతో ఇరువురి వాగ్వాదం సద్దుమణిగింది.ం

# నేడు బిజెపి ఎమ్మెల్సీలకు అభినందన సభ

**సంగారెడ్డి, మార్చి 23(సిరి న్యూస్)**

ఈనెల 24న సంగారెడ్డి పిఎస్ఆర్ గార్డెన్‌లో ఇటీవల గెలుపొ ందిన బీజెపి ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని ఆమె కోరారు.